బాలబారతి, పుట : 45-46, జి. రామలక్ష్మి- హైదరాబాదు

## కన్నీరు - పన్నీరు

శంకరయ్య భార్య పార్వతి అర్ధంతరంగా కన్నుమూసింది. మూడేళ్ళ కొడుకు మురళి ప్రొద్దస్తమానం, 'అమ్మ..... అమ్మ కావాలి! అంటూ ఏడుస్తూ వుండటం వల్లనూ! బంధువులూ - మిత్రులూ ప్రోత్సహించటం వల్లనూ శంకరయ్య, ఛాయను రెండో పెళ్ళి చేసుకున్నాడు.

ఛాయ మొదట్లో మురళిని ముద్దుముద్దుగా ప్రేమగా చూసింది. అయితే అది ఎంతోకాలం సాగింది కాదు. ఛాయ కడుపు పండి ఓ ఆడపిల్ల పుట్టింది. 'రాణి' అని పేరుపెట్టి, ఆ బిడ్డను అల్లారుముద్దుగా చూసుకుంటూ మురళిని అస్తమానం తిట్టడం, కొట్టటం చేయసాగింది ఛాయ.

శంకరయ్య సుతిమెత్తగా మందలించినా లాభం లేకపోయింది.

దాంతో మురళి, 'చెల్లాయి పుట్టేసరికి అమ్మకి నాపైన ప్రేమ పోయింది. అమ్మ మంచిదే .... చెల్లాయి వల్లనే నాకు తిట్లూ దెబ్బలూ....' అంటూ తనలో తాను కుమిలిపోవటమే కాకుండా, రాణిపట్ల అసూయ, ద్వేషం, కక్షలను పెంచుకున్నాడు.

రోజులు గడుస్తున్నాయి.

అవకాశం దొరికినప్పుడల్లా రాణిని చెంపదెబ్బలతోను, మొట్టికాయలతోను సన్మానం చేస్తూ ఆనందించసాగాడు మురళి. ఛాయ మురళిని హింసించటం, అందుకు బదులుగా మురళి రాణిని చాటుమాటుగా వేధించటం గ్రహించిన శంకరయ్య ఏం చేయాలో పాలుపోక క్రుంగిపోయాడు.

ఇలా వుండగా మురళిలో అనుకోనివిధంగా మార్పు వచ్చింది.

రాణిని నవ్విస్తూ - కవ్విస్తూ, ఆడిస్తూ, పాడిస్తూ ఎంతో ప్రేమగా అల్లారుముద్దుగా చూసుకోవటం మొదలుపెట్టాడు. అటు ఛాయకూ, ఇటు శంకరయ్యకూ ఎంతో ఆనందం కలిగింది.

కొన్నాళ్ళ తర్వాత ఒకరోజు సాయంత్రం మురళి ఇంటికి వచ్చేసరికి, రాణి శవాన్ని ఒడిలో పెట్టుకుం శంకరయ్య, ఛాయ భోరున విలపిస్తున్నారు.

మురలిని చూస్తేనే ''నీ చిట్టి చెల్లి కాలుజారి బావిలో పడి వెళ్ళిపోయిందిరా నాయనా!'' అంటూ ఇద్దరూ బావురుమన్నారు.

''నా బంగారు చెల్లికి ఎంత ఘోరం జరిగింది!'' అంటూ మురళి కూడా వారితో కలిసి పెద్దగా ఏడవటం మొదలుపెట్టాడు.

మురళి ఏడుపుపైన అనుమానం, అతని చూపుల్లో శంక పొడగట్టాయి శంకరయ్యకు. అప్పటికి మౌనం వహించి, రాణి ఖనన సంస్కారాదులు పూర్యతయిన తర్వాత, ఒకనాటి ఉదయం మురళిని పెరట్లోకి తీసుకెళ్ళి ఆరాతీసాడు శంకరయ్య.

''ఒరేయ్ మురళీ! నువ్వే కదూ రాణిని నూతిలోకి తోసేసావు! నేను చూసాలే! అయితేనేం! మీ అమ్మకు నేను చెప్పలేదులే... రాణివల్లనే కదా మీ అమ్మ నిన్ను తిట్టడం, కొట్టడం .... మంచి పనే చేసావు కాని ... పొరబాటున కూడా మీ అమ్మకు తెలీయనీయకు. చంపేస్తుంది'' అంటూ నెమ్మదిగా అడిగాడు శంకరయ్య.

తండ్రి మాటలకు మొదట్లో విస్మయం చెందినా, ఆ తర్వాత తేరుకుని, జరిగినదంతా తండ్రి చెవిన వేసాడు మురళి.

''సమయం చూసి రాణిని చంపటానికే కల్లబొల్లి ప్రేమను నటించాను. నా ప్రేమను నిజమని నమ్మింది అమ్మ. నేను వేసుకున్న పథకం ప్రకారం ఆరోజు మధ్యాహ్నం రాణిని ఆడిస్తూ ఆడిస్తూ నూతి దగ్గరకు తీసుకుపోయాను. 'నీళ్ళల్లో నీ బొమ్మను చూసుకో ఎంత గమ్మత్తుగా వుంటావో....'' అన్నాను రాణితో.

''దాంతో రాణి బావిలోకి ఆత్రంగా ఒంగి చూసింది. అంతే! నేను రాణిని బావిలోకి తోసేసి, బయటకు పరుగెత్తాను .... పొలాల వెంట తిరిగి ఏమీ ఎరగనట్లు సాయంత్రానికి ఇంటికి వచ్చేశారు.'' తాను చేసిన